విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను..

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 199 | volume: 1, Issue: 199 | సోమవారం 16 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు అసత్యం



- రైతుల ప్రయోజనాలకు పూర్తి రక్షణ కల్పించామని స్పష్టం..
- గాంధీనగర్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రారంభం..

**గాంధీనగర్, ఫిబ్రవరి 15 :** అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని స్పష్టం చేశారు. గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పార్లమెంటులో నిలబడి రైతుల ప్రయోజనాలను కాపాడతామని రాహుల్ గాంధీ మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల విషయంలో కూడా అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా చర్యలు తీసుకున్నామని హామీ ఇచ్చారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోల్చుతూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన కృషిని వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో వ్యవసాయ బడ్జెట్ రూ. 26,000 కోట్లుగా ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ప్రతి ఏడాది రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని గుర్తుచేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేసిందని, అన్ని ఒప్పందాల్లోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## టేకన్‌పూర్‌లో 44వ అఖిల భారత పోలీసు
# అశ్వక్రీడల పోటీలు ప్రారంభం



- సరిహద్దు భద్రతా దళ అకాడమీలో డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ప్రారంభం..
- దేశవ్యాప్తంగా 19 జట్లు పాల్గొనడం విశేషం..
- పోలీసు దళాల మధ్య సమన్వయానికి వేదిక..

**టేకన్‌పూర్ (మధ్యప్రదేశ్), ఫిబ్రవరి 15 :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని టేకన్‌పూర్, గ్వాలియర్‌లో ఉన్న సరిహద్దు భద్రతా దళ అకాడమీలో 44వ అఖిల భారత పోలీసు అశ్వక్రీడల పోటీలు మరియు అశ్వదళ విధి సమ్మేళనాన్ని డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలీసు దళాల క్రీడా ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ స్థాయి పోటీకి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ ప్రతిష్టాత్మక పోటీలో కేంద్ర సాయుధ పోలీసు దళాలు, వివిధ రాష్ట్ర పోలీసు బలగాల నుంచి మొత్తం 19 జట్లు పాల్గొంటున్నాయి. అడ్డంకులపై గుర్రపు దూకుడు, నృత్య విన్యాసాలు, గుర్రంపై ఆయుధ ప్రదర్శన, సమతుల్య ప్రదర్శనలు వంటి ఉత్కంఠభరిత విభాగాల్లో పోటీదారులు తమ నైపుణ్యం, ధైర్యం, క్రమశిక్షణను ప్రదర్శించనున్నారు. ఈ పోటీలు కేవలం క్రీడా వేడుక మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా పోలీసు దళాల మధ్య సమన్వయం, పరస్పర విశ్వాసం, వృత్తిపరమైన స్నేహబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో అశ్వక్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేశ సేవలో ఉన్న పోలీసు బలగాల సామర్థ్యాన్ని ప్రతిబింబించే ఈ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## హ్యామర్ క్షిపణుల తయారీకి
# భారత్– ఫ్రాన్స్ ఒప్పందం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15, :** భారత వాయుసేన మరియు నౌకాదళ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా భారత్–ఫ్రాన్స్ మధ్య కీలక ఒప్పందం కుదరనున్నది. భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ మరియు ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ సంస్థలు కలిసి హ్యామర్ క్షిపణుల తయారీ కోసం దేశంలోనే భారీ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. హ్యామర్ 250 ఎక్స్‌ఎల్‌ఆర్ రూపం సూక్ష్మ టర్బైన్ శక్తితో పనిచేసి 200 కిలోమీటర్లకు పైగా ఖచ్చిత దాడి సామర్థ్యాన్ని అందించనుంది. హ్యామర్ 1000 ఎక్స్‌ఎల్‌ఆర్ ఒక టన్ను బరువుతో కూడిన బంకర్ ధ్వంసకారి క్షిపణిగా, సుమారు 150 కిలోమీటర్ల దూరం నుంచి లక్ష్యాలను ఛేదించగలదు. ఈ రెండు రూపాలు కూడా అత్యంత ఖచ్చితత్వంతో దూరప్రాంత దాడులకు అనుకూలంగా ఉంటాయని రక్షణ వర్గాలు తెలిపాయి. ప్రతిపాదిత కేంద్రం భారీ స్థాయిలో ఉత్పత్తి చేయడంతో పాటు అంతర్జాతీయ సరఫరా శ్రేణిలో భాగస్వామ్యం కల్పించేలా రూపుదిద్దుకోనుంది. దశలవారీగా 60 శాతం వరకు దేశీయ భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో కీలక ఎలక్ట్రానిక్, యాంత్రిక భాగాల స్వదేశీకరణపై దృష్టి సారించనున్నారు. ఈ క్షిపణులను రాఫెల్ యుద్ధవిమానాలతో పాటు తేజస్ మార్క్ 1ఏ, మార్క్ 2 యుద్ధవిమానాల్లో వినియోగించనున్నారు. స్వదేశీ తయారీ ముద్రతో దీర్ఘశ్రేణి దాడి సామర్థ్యాలు మరింత బలపడనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యానికి ఇది మరొక కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి ఉత్సాహం




**హైదరాబాద్, ఫిబ్రవరి 15 :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, కీసర, వరంగల్ ప్రాంతాల చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కార్యక్రమాల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా సంస్థలు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ పవిత్ర దినాన ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు ఆచారాలను నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బంజారా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్లతో తెలంగాణ భవన్ సందడి చేసింది. బంజారా పూజారులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం భోగ్ బండార్‌లో నేతలు పాల్గొని సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. మాజీ మంత్రులు సత్యవతి, వి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే అనిల్ జాధవ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ తదితరులు హాజరయ్యారు. పలువురు మాజీ సంస్థల చైర్మన్లు, పార్టీ కార్యకర్తలు కూడా వేడుకల్లో పాల్గొని సేవాలాల్ ఆశయాలను స్మరించారు. సేవ, సత్యం, సమానత్వం అనే విలువలను సేవాలాల్ బోధించారని నేతలు పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మార్గదర్శకత్వంలో బంజారా సమాజ అభివృద్ధి కొనసాగాలని, ఐక్యతతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి.

## హీరక్ ప్రాజెక్టు 46వ వార్షికోత్సవం



**తానక్‌పూర్, ఫిబ్రవరి 15 :** సరిహద్దు రహదారి సంస్థకు చెందిన హీరక్ ప్రాజెక్టు 46వ వార్షికోత్సవాన్ని తానక్‌పూర్‌లో ఘనంగా నిర్వహించారు. 1980 ఫిబ్రవరి 15న ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నాలుగు దశాబ్దాలుగా వ్యూహాత్మకంగా కీలకమైన, భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల్లో సేవలందిస్తోంది. దూర ప్రాంతాలను రవాణా సదుపాయాలతో అనుసంధానం చేస్తూ జాతీయ భద్రత, సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతోంది. కైలాస్ మానసరోవర్ యాత్ర సందర్భంగా లిపులేఖ్ దారికి వాహన రాకపోకలు సాధ్యమయ్యేలా కీలక పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లిపులేఖ్ మార్గానికి సమీపం వరకు రహదారి సదుపాయం కల్పించడం ద్వారా యాత్రికులకు సౌలభ్యం కలిగిందన్నారు. తావాఘాట్□గుంజీ□లిపులేఖ్ మార్గాన్ని జాతీయ రహదారి ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఎడమచేతి తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన బస్తర్‌లో కూడా కీలక మౌలిక వసతుల పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ సిబ్బంది ధైర్యసాహసాలతో పనులు కొనసాగించారని చెప్పారు. "శ్రమేన్ సర్వం సాధ్యం" అనే సూక్తితో హీరక్ ప్రాజెక్టు దేశ సేవలో అంకితభావంతో ముందుకు సాగుతోందని అధికారులు పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి, భద్రత బలోపేతానికి ఈ ప్రాజెక్టు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ



**జమ్మికుంట, ఫిబ్రవరి 15(మనవార్త)** జమ్మికుంట లో ఆదివారం రోజున మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో సాయంత్రం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుడివాడ వెంకట సతీష్ మాట్లాడుతూ ప్రసాదం వితరణ చేయడం జరిగిందని, భక్తులకు ఇబ్బంది కలగకుండా వాసవి క్లబ్ సభ్యులతో కలిసి పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఆ శివయ్య ఆశీస్సులు అందరి మీద ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్,ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు,ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్ ,జిల్లా ఆఫీసర్స్ మరియు వాసవి క్లబ్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామి దేవతల విగ్రహాల వద్ద రేకుల షెడ్డు నిర్మించిన
## ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి15 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం, రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి, సంతాన నాగేంద్ర స్వామి దేవతల విగ్రహాల వద్ద రేకుల షెడ్డు నిర్మించిన గ్రామ ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి కి అలాగే విగ్రహాల చుట్టూ టైల్స్ ఏర్పాటు చేసిన పాముల లక్ష్మణ్ గౌడ్,కి గౌడ సంఘం సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఇట్టి షెడ్డును నిర్మించిన ఉప సర్పంచ్ పొన్నాల మణెమ్మ శ్రీనివాస్ రెడ్డి మరియు విగ్రహాల చుట్టూ టైల్స్ వేయించిన పాపుల లక్ష్మణ్ గౌడ్, ను శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా
### మహా మృత్యుంజయ హోమము



**ఫిబ్రవరి15( మన వార్త):**మహా మృత్యుంజయ హోమము ఏర్పాటుచేసిన గీత మందిరం పురోహితులు రఘురాములు శర్మ .ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి లో,ని శ్రీ గీత మందిరము శ్రీ పాంచజన్య ధార్మిక పీఠం భక్తసమూహందిరం వారి ఆధ్వర్యములో బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ, శుద్ధ వైదిక విధానములతో, పరమేశ్వర అనుగ్రహం కోసం నిర్వహించబడుచున్న మహా మృత్యుంజయ హోమం త్ర్యంబకం యజామహే మంత్ర జప జహితంగా అతి శక్తివంతముగా నిర్వహించినట్టు పురోహితులు రఘురామ శర్మ, తెలియజే శారు మహా హోమం. ఘనంగా నిర్వహించారుఈ హోమ ఫలితములు తీవ్రమైన వ్యాధులు, ప్రమాదాల నుండి రక్షణ నిస్తుందన అకాల మరణ నివారణ. ఆయుష్షు ఆరోగ్యం బల వృద్ధి కష్టకాలం నుండి విముక్తి.రుద్ర శాంతి అభిషేకము శ్రీ మహాదేవునికి రుద్రాధ్యాయపారాయణతో, పంచామృత, జల, బిల్వపత్రాభిషేకములతో నిర్వహించారు. ఈ అభిషేక మహిమలు సర్వగ్రహ దోష నివారణ. దరిద్ర, రుణ, రోగ నివారణ.మానసిక అశాంతి తొలిగి శాంతి ప్రతి కుటుంబ సౌఖ్యం, ఐశ్వర్య వృద్ధి. శివ కృపతో జీవితంలో స్థిరత్వం. భక్తులు స్వయంగా పాల్గొన్నారు ఈ సమస్త కార్యక్రమము దీక్షతో, అఖండంగా నిర్వహించారు శివ అనుగ్రహంతో నూతన జీవన ప్రారంభం. ఈ కార్యక్రమంలో పురోహితులు పాలెపు రవీందర్ శర్మ, మణికంఠ శర్మ,సర్వపూజలు, హోమములు అనుభవజ్ఞులైన వేద పండితులచే శాస్త్రోక్తంగా శ్రీ మహాదేవుని అనంత కృప మీ కుటుంబంపై నిలవాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ విశ్వనాథం, రామ్ రెడ్డి, శాగ లక్ష్మణ్ యాదవ్, మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సేవాలాల్ 287వ జయంతి వేడుకలు

**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:15**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఈరోజు సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్నటువంటి అన్ని తండాల ను భాగస్వామ్యం చేసుకొని మండల కేంద్రంలో బైక్ ర్యాలీ అలాగే



భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ఫిబ్రవరి 15,న అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన నాయకులు అందరూ కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలంలో ఉన్న తండాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు గిరిజన నాయకులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన

**–రాయల్స్ యూత్ తరపున ₹20,116/- విరాళంగా అందజేశారు..**

**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:15** అదేవిధంగా ఈరోజు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివాజీ యువసేన తరపున



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే రాయల్స్ యూత్ శివాజీ యువసేనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. మరియు ఎల్లారెడ్డిపేట గ్రామంలోని అన్ని యూదులు స్వచ్ఛందంగా తమ వంతు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ తాపన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి ప్రతి ఒక్క యూత్ సహాయం చేస్తూ ముందుకు వస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# కమిషనరేట్ పరిధిలో 144 అమలు...

– కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 BNSS (సెక్షన్ 144) అమలు...
– మున్సిపల్ పరోక్ష ఎన్నికల దృష్ట్యా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఉత్తర్వులు...
– ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం...



**కరీంనగర్, ఫిబ్రవరి 15( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రేపు (ఫిబ్రవరి 16న) జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ మరియు మున్సిపాలిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 BNSS (గతంలో సెక్షన్ 144) ఉత్తర్వులను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎశాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం నిషేధం. ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 16 ఉదయం 06:00 గంటల నుండి ఫిబ్రవరి 17 ఉదయం 06:00 గంటల వరకు అమల్లో ఉంటాయన్నారు. ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎఈ ఉత్తర్వుల నుండి కింది వారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు.ఎవిధి నిర్వహణలో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది మరియు హోంగార్డులు.ఎఅంత్యక్రియల ఊరేగింపులు.ఎపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.ఎవైద్య మరియు అత్యవసర సేవలు,ఎసమర్థ అధికారి నుండి ప్రత్యేక అనుమతి పొందిన వ్యక్తులు/బృందాలు.ఎమున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ కోరారు.

## ప్రభుత్వ బడిలో చదవడం మా అదృష్టం" అనేలా తీర్చిదిద్దుతాం
## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**–టీవీఎస్ స్కూల్ 48వ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు...**
**–రాష్ట్రవ్యాప్తంగా వంద యంగ్ ఇండియా'ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు...**

**మధిర ఫిబ్రవరి15( మన వార్త):**"భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా



ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిరలోని తెల్ల వసంతయ్య స్మారక (టీవీఎం) ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 48వ వార్షిక సంచికను ఆవిష్కరించిన ఆయన, విద్యా రంగంపై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వివరించారు.ఎఅత్యాధునిక వసతులతో పాఠశాలల పునర్నిర్మాణం...ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం భవనాలు మాత్రమే కాదని, అవి విజ్ఞాన కేంద్రాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో విద్యకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, డిజిటల్ విద్యా విధానం, తరగతి గదుల నిర్మాణం, తాగునీటి వసతి, బాలికలకు ప్రత్యేక వసతులు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ఎప్రపంచంతో పోటీపడేలా 'యంగ్ ఇండియా' స్కూల్స్ ఎతెలంగాణ బిడ్డలు ప్రపంచ దేశాలతో పోటీపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 100 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలను అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, అందుకే ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థులకు పిలుపు: సమాజానికి తిరిగివ్వండి.. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మీరు ఈ స్థాయికి చేరుకోవడానికి కారణమైన పాఠశాలకు,ఈ సమాజానికి తిరిగి ఏమి ఇవ్వగలరో ఆలోచించండి" అని పిలుపునిచ్చారు. నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలని సూచించారు. పెద్దల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

## భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన మధిర కౌన్సిలర్లు



**మధిర,ఫిబ్రవరి15( మన వార్త):**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని వారి క్యాంప్ కార్యాలయం వద్ద 20వ డివిజన్ కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిచిన శ్రీమతి బోల్లెద్దు విజయ కుమారి, డివిజన్ అధ్యక్షులు బోల్లెద్దు రాజేంద్ర మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఆదిమూలం అరుణ, కలిసి పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేసినారు. కౌన్సిలర్ గా గెలవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ,భట్టి విక్రమార్క,రేవంత్ రెడ్డి, ప్రభుత్వం పేద మధ్యతరగతి కర్షక కార్మిక రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభిమానాన్ని సురగొనటం వలన ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసే లాగా చేసిందని,అలాగే మధిర పట్టణ అభివృద్ధి బాధ్యత భట్టి విక్రమార్క తన భుజాలపై వేసుకొని రాజకీయాలు కతీతంగా మధిర అభివృద్ధి నా ధ్యేయం మధిర నా ప్రాణం అని శబదం చేసి విజయతీరాలకు చేర్చారని అటువంటి దమ్మున్న నాయకులు ఒక భట్టి విక్రమార్క అని అభినందించినారు.

## ఘనంగా సోమేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 15 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని శివరాత్రి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి, అదే విధంగా దేవాలయ 55వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు నాలుగు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో నేడు స్వామివారికి అభిషేకం హోమం నవగ్రహ పూజ ధ్వజారోహణం 151 జంటల చే సామూహిక అభిషేకం,తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, దేవాలయ వార్షికోత్సవాలు నేడు గణపతి హోమం రుద్ర హోమం మహా నాగుల పూజ ఏకాదశ రుద్రాభిషేకం 151 దంపతులచే సామూహిక అభిషేకం, చండికాంబా సమేత సోమేశ్వర స్వామి మరియు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పల్లకి సేవ భజనలు వీధి నాటకం లింగోద్భవ పూజ, కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 55 సంవత్సరాల క్రితం మట్టిదుబ్బలో వెలిసినటువంటి ఈ దేవాలయం అతి ప్రాచీన దేవాలయం అని నాడు సర్పంచ్ శంకరప్ప ఆధ్వర్యంలో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నేడు 55వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా హోమం, స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, నవగ్రహ పూజ, ధ్వజారోహణం, సామూహిక అభిషేకం నిర్వహించడం జరిగిందని దేవాలయ వార్షికోత్సవ వేడుకలు నాలుగు రోజులపాటు నిర్వహించుకోవడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు సోమేశ్వర స్వామి కృపాకటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ తో పాటు మాజీ సర్పంచులు రామకిష్టయ్య, శ్రీమాన్ రెడ్డి, కుమార్ గౌడ్, రాజిరెడ్డి, తోపాటు సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్ గౌడ్, చిరంజీవి, బలరాం రెడ్డి, స్వామి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 15 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండా లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288 వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు, సాంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి కార్యక్రమాలు నిర్వహిస్తూ భారీ ర్యాలీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రియా నాయక్ తో పాటు తండా పెద్దలు మాట్లాడుతూ తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడని కొనియాడారు యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త అని ప్రశంసించారు, సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషాన్ని కలిగించిందని వెల్లడించారు ఉత్సవాలలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ పాల్గొనడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రియా నాయక్,మరియు ఉప సర్పంచ్ తో పాటు తండా పెద్దలు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కేంద్రంలోసేవాలాల్ 287వ జయంతి వేడుకలు



**ఫిబ్రవరి 15**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దమ్మన్నపేట తండా గిరిజన వానులు గంభీరావుపేట తెలంగాణ స్థూపం దగ్గర బైక్ ర్యాలీ మరియు బోగు బండ రూ కార్యక్రమాన్ని నిర్వహించారు గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ స్తూపం వద్ద నుండి దమ్మన్నపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు దమ్మన్నపేట తండ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు.

## మెదక్ జిల్లా నుండి ఖేలో ఇండియా రగ్బీ సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన 8 మంది క్రీడాకారిణిలు




**చేగుంట ఫిబ్రవరి 15 ( మన వార్త ప్రతినిధి)** ఈరోజు సికింద్రాబాద్లోని జింఖాన గ్రౌండ్ లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చూపి 8 మంది క్రీడాకారిణిలు సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన క్రీడాకారిణిలు సబ్ జూనియర్ విభాగంలో మూడవత్ కల్పన,తేజవత్ ఇందిరా,అజ్మీరా ప్రణవి,పనుగోత్ శ్రీలక్ష్మి, జూనియర్ విభాగంలో సగ్గిడి నవ్యశ్రీ,, సీనియర్ విభాగంలో బల్పటి అనిత, తారవత్ నిఖిత ఎంపికయ్యారని, ఎంపికైన వీరందరూ ఈ నెల 21,22 తేదీలలో తమిళనాడు రాష్ట్రం చెన్నైలోనీ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టీం కోచ్ లు గా మహేష్, రంగీలా, కావేరి, వ్యవహరించారని వారు తెలిపారు, వీరి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సైకిల్ ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**–స్పాట్ లోనే ఒకరు మృతి..**
**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:15**



ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి హైవే పై ఘటన.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ కాలనీ గేటు ఎదురుగా సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై గోరింటాకు చెందిన బత్తుల రాజయ్య అనే వృద్ధుడు సైకిల్ పై ఎల్లారెడ్డిపేటకు వస్తుండగా వెనుకాల నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోరంటాల గ్రామానికి చెందిన బత్తుల రాజయ్య, (70) సంవత్సరాలు గొర్ల మందుల కోసం ఎల్లారెడ్డిపేటకు వెళ్తుండగా వెనకాల నుండి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.. కాగా నెల క్రితం దుమాల గ్రామానికి చెందిన ఒకరు టీవీఎస్ షాంపూ, పై సెకండ్ బైపాస్ కు మలుగుతుండగా బస్సు ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన మరువక ముందే . ఈ సంఘటన చోటుచేసుకుంది ఢీ కొట్టిన ఆర్టీసీ కరీంనగర్ డిపో నెంబర్ వన్ బస్సు నంబర్ యా 02 ఖజ 6129 గల బస్సు ఢీకొట్టడంతో బత్తుల రాజయ్య మృతి చెందాడు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆర్టీసీ డ్రైవర్ శ్యామనపల్లి సునీల్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు ఆర్టీసీ బస్సును పోలీస్ స్టేషన్కు తరలించారు ఎల్లారెడ్డిపేట పోలీస్ లు మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

## సిరికొండ మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ (మన వార్త ) ఫిబ్రవరి 16**
సిరికొండ మండలం లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ జయంతి బోగు బందరు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ ఐ బి ఎస్ ఎస్ మండల్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ నాయక్ పాల్గొన్నారు. మరియు బంజారా నాయకులు శివాజీ నాయక్, రాజు, భాస్కర్, ధాన్సింగ్, నరహరి, సంతోష్, మోహన్, బద్య, గ్రామ ప్రజలు తదితరులు వీరందరూ కూడా జై సేవాలాల్ జై భవాని జై రామారావు మహారాజని అని మా కుల సంప్రదాయమని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్ ఎన్నిక



**రాయపోల్ ఫిబ్రవరి 15( మన వార్త)**
సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గుంటుకు భరత్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పిడి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రాయపోల్ మండల కేంద్రంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో గౌరవం అన్నారు ఎంపికైన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పిడి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సిద్దిపేట స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో రాయపోల్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి గుంటుకు భరత్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రాయపోల్ మండల జట్టు తరపున అద్భుత ఆటతీరు కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.విద్యార్థి భరత్ ను శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు గోవర్ధన్ రెడ్డిని. ఉపాధ్యాయ బృందం సీనియర్ క్రీడాకారులు గ్రామ ప్రజలు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలోనూ రాయపోల్ గ్రామనికి చెందిన భరత్ పాఠశాల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు



**నార్సింగి ఫిబ్రవరి 15 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలం లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు మండల పరిధి లోని 5 తాండా పెద్దలు సోమ్రాజ్ నాయక్, బధ్య నాయక్, సక్రూ నాయక్, కిషన్ నాయక్, సర్పంచ్ మహీందర్ సింగ్ ల ఆధ్వర్యంలో మంగ్య మహారాజ్, చందర్ మహారాజ్, జయరాం మహారాజ్, అమ్రు మహారాజ్, రామ్ సింగ్ మహారాజ్ ల పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద తాండా నుంచి మండల కేంద్రానికి సాంప్రదాయిక పద్దతులలో కార్యక్రమాలు చేస్తూ మహిళలు, పురుషులు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. మండల కేంద్రం లో భక్తి శ్రద్ధలతో భోగ్ భండార్ నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి సంత్ సేవా లాల్, జగదాంబ మాత ల జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పెద్ద తాండా కు ర్యాలీగా, సాంప్రదాయిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ తిరిగి బయలుదేరారు. ఈ సందర్భంగా తాండా పెద్దలు లు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ అని, హిందూ ధర్మ గొప్పతనము బంజారాల కు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు అని కొనియాడారు. యావత్ భారత దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త అని ప్రశంసించారు. అలాంటి మహోన్నత ఆత్మ 287 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం తమకు సంతోషాన్ని కలిగించిందని వెల్లడించారు. తాము గత 20 సంవత్సరాలుగా మండల కేంద్రంలో ఉత్సవాలు జరుపుతున్నామని, ఇటీవల అటవీ శాఖ అధికారులు తాము ఉత్సవాలు జరిపే చోటు అటవీ శాఖ కు చెందిందని తెలిపి స్థాపించిన జెండా లను తొలగించారని తెలిపారు. తమ ఆరాధ్య దైవాలైన సేవాలల మహారాజ్, జగదంబ మాత దేవాలయాల కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఉత్సవాలలో పార్టీలకు అతీతంగా పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆలయ నిర్మాణం కోసం ఖచ్చితంగా భూమిని కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్, ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అశోక్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంచనూరి రాజేష్ భారీ ఎత్తున పాల్గొన్న బంజారా సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఉత్సవాలలో ప్రజలతో కలిసి నృత్యాలు చేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద తాండా సర్పంచ్ దుశాని ఛత్రియ నాయక్, ఉప సర్పంచ్ మోహన్ నాయక్, బిక్యా నాయక్, బాషా నాయక్, వస్రామ్ నాయక్, నితిన్ నాయక్, గోప్యా నాయక్, శంకర్ నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి తిమ్మాయిపల్లి లో ఘనంగా రాజరాజేశ్వరుని 27వ వార్షికోత్సవ వేడుకలు



**చేగుంట ఫిబ్రవరి 15( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం ఉల్లితిమ్మయిపల్లి గ్రామంలో అంగ రంగ వైభావంగా రాజరాజేశ్వరుని 27 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు, మూడు రోజులు కన్నుల పండుగగా జరిగే మహాశివరాత్రి పర్వదినం, దేవాలయ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం బోనాలు ఎడ్ల బండ్ల ఊరేగింపు, రథోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి ఎన్నో సంవత్సరాల చరిత్ర ఉన్నదని, ఈ దేవాలయం అతి ప్రాచీన దేవాలయం అని స్వామివారికి ఏ కోరికలు మొక్కుకున్నా కచ్చితంగా అవి నెరవేరుతాయి అని ఇక్కడి ప్రజల ప్రగాఢ నమ్మకమని వారు అన్నారు, కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారం అయ్యే విధంగా వెలసిన రాజరాజేశ్వరుని దేవాలయం అని వారు తెలిపారు, భక్తులు ప్రతీ సోమవారం వందల్లో వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని చెప్పారు, ఈ కార్యక్రమం లో సర్పంచ్ సకుమ్మరి త్యనారాయణ, దేవాలయ పూజారి రాఘవేంద్రశర్మ, తదితరులు పాల్గొన్నారు

## స్వామివారికి ఊయల పల్లకి అందించిన భక్తుడు



**శంకరపట్నం:ఫిబ్రవరి15(మనవార్త ప్రతినిధి)**
శంకరపట్నం మండలం చింతలపల్లి శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి మొలంగూర్ గ్రామ విద్యుత్ శాఖ హెల్పర్, కాచాపూర్ గ్రామానికి చెందిన నూకల భాగ్యలక్ష్మి–అశోక్ కుమార్ యాదవ్ దంపతులు స్వామివారికి సొంత ఖర్చులతో ఊయల పల్లకిని కమిటీ అధ్యక్షుడు పల్లె తిరుపతిరెడ్డి,కమిటీ సభ్యులకు శివరాత్రి సందర్భంగా ఆదివారం అందించారు.దాని విలువ సుమారు రూ. 20వేలు ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## 4 వ వార్డ్ ప్రజలకు రుణపడి ఉంటా: కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్



**గజ్వేల్ ఫిబ్రవరి 15 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 4 వ వార్డ్ లో బీజేపీ బలపరిచిన రొట్టెల శ్రీనివాస్ కౌన్సిలర్ గా ఘన విజయం సాధించారు ఆదివారం రొట్టెల శ్రీనివాస్ అభిమానులు వారికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ 4 వ వార్డ్ ప్రజలకు రుణపడి ఉంటా అని నన్ను నమ్మి నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ,నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,4 వ వార్డ్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ,4 వార్డ్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యుద్ధ నౌకాదళ ఉత్సవానికి విశాఖ సిద్ధం




**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 :** విశాఖ సాగర తీరం ప్రపంచ యుద్ధ నౌకాదళ ఉత్సవానికి సిద్ధమైంది. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ 2026, మిలన్ 2026, నేవీ చీఫ్‌ల సమావేశానికి నగరం వేదికగా మారుతోంది. గత మూడు నెలలుగా జిల్లా యంత్రాంగం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది. ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష, 19న అంతర్జాతీయ సిటీ పరేడ్, మిలన్ కార్యక్రమాలు, 20న ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం చీఫ్‌ల సమావేశం నిర్వహించనున్నారు.ఫ్లీట్ రివ్యూ అనేది దేశ నౌకాదళ శక్తి సామర్థ్యాల సమీక్ష. రాష్ట్రపతి ఆధ్వర్యంలో త్రివిధ దళాల సమీక్ష ఆనవాయితీగా జరుగుతూ వస్తోంది. సముద్ర రక్షణ సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటు మిత్రదేశాలతో సంబంధాలు బలోపేతం చేయడమే లక్ష్యం. 2016లో 51 దేశాలు పాల్గొనగా, ఈసారి 70 దేశాలు హాజరుకానున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 18న సమీక్ష కార్యక్రమంలో పాల్గొననున్నారు. మిత్రదేశాల నౌకాదళాల మధ్య స్నేహపూర్వక సంబంధాల బలోపేతమే మిలన్ ఉద్దేశం. ఈ కార్యక్రమానికి 137 దేశాలను ఆహ్వానించగా సుమారు 70 దేశాలు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. 19న హార్బర్ దశలో, 21 నుంచి సముద్ర దశలో విన్యాసాలు నిర్వహించనున్నారు. అదే రోజు ఆర్కే బీచ్ రోడ్డులో అంతర్జాతీయ సిటీ పరేడ్ నిర్వహించి వివిధ దేశాల నౌకాదళ కవాతులను ప్రదర్శించనున్నారు. ఫైటర్ జెట్స్, హెలికాప్టర్లు, పారాచూట్ల విన్యాసాలు, లేజర్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.భద్రత కోసం 7 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. 64 డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో రూ.19 కోట్లతో 119 అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తి చేశారు. ఈ ఫ్లీట్ రివ్యూలో స్వదేశీ విమాన వాహక నౌక విక్రాంత్, ఐఎన్ఎస్ నీలగిరి, ఢిల్లీ, విశాఖ, రాజ్‌పుత్, శివాలిక్, ఆర్నాలా, బ్రహ్మపుత్ర, తల్వార్ తరగతి నౌకలు, అణు జలాంతర్గాములతో పాటు 23 విదేశీ యుద్ధనౌకలు పాల్గొననున్నాయి. విశాఖలో సముద్ర వైభవానికి వేదిక సిద్ధమైంది.

## పదో తరగతి పరీక్షల్లో నూతన విధానం



- **ఇన్విజిలేటర్ల నియామకంలో ఆటోమేషన్**
- **షెడ్యూల్‌లో మార్పులు, మూల్యాంకనానికి ఏర్పాట్లు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 :** పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో పాఠశాల విద్యాశాఖ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఇన్విజిలేషన్ అంశాల్లో కీలక మార్పులు తీసుకువస్తోంది. ఇప్పటివరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులే ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వర్తించగా, ఈ ఏడాది నుంచి ఆటోమేషన్ విధానంలో నియామకాలు చేపట్టనున్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, సమర్థత పెంచడమే లక్ష్యంగా అధికారులు కొత్త మార్గదర్శకాలు రూపొందించారు.మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే పదో తరగతి పరీక్షల్లో 75 శాతం ప్రభుత్వ, 25 శాతం ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించనున్నారు. ప్రధానోపాధ్యాయులు, విభాగాధిపతులు, ప్రత్యేక దళాలు వంటి వ్యవస్థలతో సమన్వయం చేస్తూ ప్రైవేట్ ఉపాధ్యాయులకు విధులు కేటాయించేలా యోచిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల సిబ్బందిపై భారం తగ్గి, ఇతర తరగతుల బోధనకు అంతరాయం లేకుండా ఉండనుంది. ఇప్పటివరకు అమలులో ఉన్న మాన్యువల్ విధానానికి బదులుగా డిజిటల్ ఆధారిత ఆటోమేషన్ పద్ధతి అమలు చేయనున్నారు.దివ్యాంగులు, బాలింతలు, గర్భిణులు, 60 ఏళ్లు దాటిన వారు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఇన్విజిలేషన్ విధుల నుంచి మినహాయించనున్నారు. స్కూల్ అసిస్టెంట్లు, శారీరక విద్యా దర్శకులు, పీఈటీలు, క్రాఫ్ట్, డ్రాయింగ్, సంగీతం వంటి ప్రధాన సబ్జెక్టులు బోధించని ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించనున్నారు. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో ఇంగ్లీష్ పరీక్షను మార్చి 21కు వాయిదా వేస్తూ షెడ్యూల్‌లో మార్పులు చేశారు. ప్రతి పరీక్ష తర్వాత ఒకరోజు విరామం ఉండేలా ప్రణాళిక రూపొందించడంతో విద్యార్థులకు ఉపశమనం లభించింది.ఏప్రిల్ 4 నుంచి 13 వరకు జవాబు పత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నారు. మూల్యాంకన కేంద్రాల్లో కూడా పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మూల్యాంకన ప్రక్రియలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా విద్యాధికారులకు సూచనలు జారీ చేశారు. పరీక్షల నిర్వహణలో సాంకేతిక ఆధారిత పారదర్శక విధానాలు అమలు చేయడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విద్యాశాఖ భావిస్తోంది.

# పోలీసులకు 3 వేల కొత్త వాహనాలు




- **2026 27 బడ్జెట్‌లో ప్రతిపాదన..**
- **ప్రతి జిల్లా కేంద్రంలో సైబర్ నేరాల పోలీస్ స్టేషన్..**

**అమరావతి, ఫిబ్రవరి 15** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీసు విభాగాన్ని బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పోలీసులకు మూడు వేల కొత్త వాహనాలను కొనుగోలు చేయాలని ప్రణాళిక రూపొందించింది. పోలీసు ప్రధాన అధికారి ప్రతిపాదనను 2026□27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో చేర్చినట్లు సమాచారం. పోలీసు సిబ్బంది తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంచేందుకు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గస్తీ మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఈ వాహనాలు ఉపయోగపడనున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించడానికి ఈ చర్య దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక సైబర్ నేరాల పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ ఆర్థిక నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు యంత్రాంగం అవసరమని భావించినట్లు తెలుస్తోంది.సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించి, ఆధునిక పరికరాలతో సైబర్ నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## మహా శివరాత్రి సందర్భంగా బీరప్పగడ్డలో భక్తులకు పండ్ల పంపిణీ ఇర్షాద్ ఖాన్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 15, మనవార్త.**
ఉప్పల్ సర్కిల్ లోని బీరప్పగడ్డ వార్డ్ బ్యాంక్ కాలనీలోని శివాలయం దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, యువ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. మహా శివరాత్రి సందర్భంగా అనేక మంది భక్తులు ఉపవాసం ఉండటం వల్ల వారికి ఉపవాస విరమణకు ఉపయోగపడే విధంగా పండ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు పండ్ల బాక్సులను అందజేసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, మహా శివరాత్రి పర్వదినం భక్తి, శాంతి, సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శివుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కాలనీ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని కోరుకున్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధలతో స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడింది అన్నారు.

## మున్సిపల్ పరోక్ష ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి



- **సిఐ రామకృష్ణ గౌడ్..**

**జమ్మికుంట,ఫిబ్రవరి 15 ( మన వార్త ప్రతినిధి):**
మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కోరారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు జరగనున్న మున్సిపల్ చైర్మన్, వైస్ ఛైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (గతంలో సెక్షన్ 144) పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్. ఉత్తర్వులను అమలు చేస్తున్నట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ముగ్గురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం నిషేధం అమలు వుందన్నారు.ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 15( మన వార్త ప్రతినిధి):**
మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకాలు,అర్చనలు వేదపండితుల మంత్రోచ్చారణ తో ప్రత్యేక పూజలు చేశారు.స్వామి దర్శనానికి వేకువజాము నుండి భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణతో ఆలయం మారుమోగింది. భక్తీ శ్రద్ధలతో భక్తులు బోలాశంకరున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ,అన్నపూర్ణ సేవాసమితి అన్ని సౌకర్యాలు కల్పించారు. అబాధిజమ్మికుంట లోని శివాలయం తోపాటు మండల వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణతో మారుమొగాయి.పరమ శివునికి అత్యంత ప్రీతిపదమైన రోజు శివరాత్రి అందుకే భక్తులు ఉపవాస దీక్షతో జగారాలు ఉంటారు.



# మధిరలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో భట్టి భేటీ



- క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం..
- పట్టణాభివృద్ధిపై దిశానిర్దేశం..

**మధిర, ఫిబ్రవరి 15 :** మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను అభినందించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో వ్యవహరించాలని కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని, ఎన్నికల హామీలను అమలు చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.మధిర పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగింది.

# కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి మెజారిటీ లేదు



- మంత్రి పొన్నం ప్రభాకర్...
- నిజామాబాద్ మాదిరిగానే ఇక్కడ కూడా స్పష్టమైన ఆధిక్యం లేదని వ్యాఖ్య..
- డెమొక్రటిక్ విధానంలోనే మేయర్ ఎన్నిక జరగాలని స్పష్టం..

**కరీంనగర్, ఫిబ్రవరి 15 :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 సీట్లలో బీజేపీకి 28 సీట్లు మాత్రమే వచ్చాయని, అక్కడ పార్లమెంట్ సభ్యుడు మెజారిటీ లేదని ప్రకటించి ప్రతిపక్షంలో కూర్చుంటామని చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలు మిగతా సీట్లు గెలుచుకున్నాయని, అక్కడి పరిస్థితి ఎలా మారుతుందో భవిష్యత్ నిర్ణయిస్తుందని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 69 సభ్యులు ఉన్నారని, అందులో బీజేపీకి 30 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. అయినప్పటికీ మేయర్ అవుతామని బండి సంజయ్ ప్రకటించడం రాజకీయంగా సమంజసం కాదని వ్యాఖ్యానించారు. గతంలో తమ పార్టీ 13 సీట్లు గెలిచినప్పటికీ కరీంనగర్‌లో మేయర్ పదవిని సాధించామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వ సలహా సూచనల మేరకు వ్యవహరిస్తాయని, ముఖ్యమంత్రి లేదా మంత్రుల జోక్యం లేదని స్పష్టం చేశారు.స్థానికంగా గెలిచిన ప్రజా ప్రతినిధులే తమ ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారని మంత్రి తెలిపారు. నిజామాబాద్‌లో మెజారిటీ లేకపోతే ఎలా ప్రతిపక్షంలో కూర్చోవాలనుకుంటే, కరీంనగర్‌లో కూడా అదే విధంగా వ్యవహరించాలని సూచించారు. డెమొక్రటిక్ పద్ధతిలో గెలిచిన కార్పొరేటర్లు మేయర్‌ను ఎన్నుకుంటారని, ముఖ్యమంత్రి లేదా మంత్రులు ప్రజా ప్రతినిధులను ప్రభావితం చేస్తారని చెప్పడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో తాము ఎవరికి వ్యతిరేకం కాదని, బీజేపీ గెలిచిన 30 మందికీ, మిగతా 36 మందికీ శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ లాంటి మూడు లక్షల ఓటర్లున్న, తెలంగాణలోనే అత్యధిక డివిజన్లు కలిగిన కార్పొరేషన్ అభివృద్ధి కోసం మంచి పాలకవర్గం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. మెజారిటీ ఉంటే అడ్డుపడబోమని, ఎవరికీ వ్యతిరేకంగా వ్యవహరించబోమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే కాకుండా అభివృద్ధి దిశగా సహకరిస్తామని, 16వ తేదీన ఏమవుతుందో చూడాలని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ఇతర చోట్ల క్యాంపులు జరిగినా, ప్రస్తుతం కొత్తగా క్యాంపులు ఏర్పాటు చేయలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# 1008 నదుల జలాలతో జలలింగాభిషేకం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాడి గ్రామంలోని శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన జలలింగాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని 1008 నదుల నుంచి సేకరించిన తీర్థజలాలతో ఈ విశిష్ట అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో చేపట్టిన గరక పూజలో భాగంగా మంత్రి స్వయంగా నదీజలాలతో నిండిన బిందెను తలపై మోసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి జలలింగానికి అభిషేకం చేశారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.అనంతరం జలలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తి భావంతో పూజలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది శివభక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలు




- తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్..
- పారదర్శకంగా మేయర్, చైర్మన్ ఎన్నికలు జరపాలని డిమాండ్...

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 :** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి ముప్పై శాతానికి పైగా ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. 2020లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు మున్సిపాలిటీలు మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలను తన వద్ద ఉంచుకుని ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్, హోం, విద్యా శాఖలను తన వద్ద ఉంచుకోవడంతో అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉండటంతో ఆస్తి వ్యాపారం పూర్తిగా పడిపోయిందని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికలను వారం రోజుల్లోనే ముగించారని, అభ్యర్థులను ఎంపిక చేసుకునే సమయం కూడా ఇవ్వలేదన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చిన అభ్యర్థులను బయటపెట్టిన ఘటనలు జరిగాయని ఆరోపించారు.వికారాబాద్ సభలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి చెప్పినా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వలేదని అన్నారు. మోడల్ నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్ పోలీసులను దూషించారని, జగ్గారెడ్డి రౌడీషీటర్లతో వచ్చి హోంగార్డులను అవమానించారని పేర్కొన్నారు. శివకుమార్ యాదవ్ అనే సీఐకి ప్రెసిడెన్షియల్ అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారులపై దాడులు సహించబోమన్నారు. బీఆర్ఎస్‌కు 788 వార్డులు వచ్చాయని, తమ పార్టీకి 15 శాతం ఓట్లు వచ్చాయని ప్రచారం చేయడం తప్పుడు సమాచారమని ఆరోపించారు. కొన్ని పత్రికలు ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విషం చిమ్ముతున్నాయని వ్యాఖ్యానించారు. 2020లో బీఆర్ఎస్ 110 మున్సిపాలిటీలు గెలిచిందని, ప్రస్తుతం 36 మున్సిపాలిటీలు హంగ్‌లో ఉన్నాయని తెలిపారు. హంగ్ మున్సిపాలిటీలను ఏమైనా చేసి కాంగ్రెస్ గెలవాలని ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. చైర్మన్, మేయర్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.

# మహబూబ్ నగర్ కార్పొరేటర్లకు కేటీఆర్ అభినందనలు



- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ..
- విజయానికి కృషి చేసిన వారికి ప్రశంసలు..

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 15 :** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావును మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులు పూలగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ విజయానికి శ్రమించిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలుపుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. మహబూబ్ నగర్ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని, మౌలిక వసతుల బలోపేతం, ప్రజా సేవల మెరుగుదలపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించే విధంగా పాలన కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు తమకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేసి, నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకత్వం మార్గదర్శకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

- తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రత్యేక పూజలు..
- భోగ్ బండార్ నిర్వహణ..

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. బంజారా సంప్రదాయాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా భోగ్ బండార్ నిర్వహించి, సేవాలాల్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బంజారా పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోరారు. సేవ, సత్యం, సమానత్వం అనే విలువలను సేవాలాల్ బోధించారని పలువురు నాయకులు గుర్తుచేశారు.కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్ రూప్ సింగ్, పలువురు బంజారా పూజారులు, జాగృతి బంజారా నాయకులు పాల్గొన్నారు. బంజారా సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని తెలిపారు.సంత్ సేవాలాల్ ఆశయాల మార్గంలో సమాజ అభివృద్ధి కొనసాగాలని, యువత ఆయన బోధనలను అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి.



## ఉల్లిఆకు సువాసనతో పాటు ఆరోగ్యానికి మేలు చేసే ఆకుకూర



**డెస్క్, ఫిబ్రవరి 15 :** వంటింట్లో ప్రత్యేక రుచి ఉల్లిఆకు (పచ్చి ఉల్లి ఆకులు) తెలుగు వంటల్లో రుచిని, సువాసనను పెంచే ముఖ్యమైన పదార్థంగా ఉపయోగిస్తారని గృహిణులు చెబుతున్నారు. పప్పులు, ఫ్రైడ్ రైస్, కూరలు, పకోడీలు వంటి వంటకాల్లో ఉల్లిఆకులు కలిపితే ప్రత్యేకమైన రుచి వస్తుందని పేర్కొంటున్నారు. తక్కువ సమయంలో పెరిగే ఈ ఆకుకూర పట్టణాల్లో కూడా సులభంగా లభిస్తున్నదని చెబుతున్నారు. పోషకాల సమృద్ధి ఉల్లిఆకుల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయని పేర్కొంటున్నారు. ఫైబర్ ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుందని, శరీరానికి తేలికైన ఆహారంగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు.గుండె ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు మేలు ఉల్లిఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడుతాయని వైద్యులు సూచిస్తున్నారు. రక్తప్రసరణ మెరుగుపడటంలో కూడా ఇవి తోడ్పడతాయని పేర్కొంటున్నారు. తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు నియంత్రణలో ఉన్నవారికి ఇది అనుకూలమైన ఆహారమని నిపుణుల అభిప్రాయం. వినియోగంలో జాగ్రత్తలు ఉల్లిఆకులను బాగా కడిగి వాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పచ్చిగా సలాడ్‌లలో లేదా తక్కువగా వండుకుని తీసుకుంటే పోషకాలు నిల్వ ఉంటాయని చెబుతున్నారు. అతిగా మసాలాలు, నూనె కలిపితే ఆరోగ్య ప్రయోజనాలు తగ్గే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. సరైన విధంగా, పరిమిత మోతాదులో ఉల్లిఆకును ఆహారంలో చేర్చుకుంటే రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## హెయిర్ ఫాల్ కారణాలు తెలుసుకుంటే నియంత్రణ సాధ్యం



**డెస్క్, ఫిబ్రవరి 15:** యువతలో పెరుగుతున్న జుట్టు రాలడం సమస్య హెయిర్ ఫాల్ (జుట్టు రాలడం) సమస్య నేటి కాలంలో మహిళలు, పురుషులు రెండింటిలోనూ అధికంగా కనిపిస్తోందని చర్మ వైద్యులు చెబుతున్నారు. రోజుకు కొంతమేర జుట్టు రాలడం సహజమే అయినప్పటికీ, అధికంగా రాలడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొంటున్నారు. ఒత్తిడి, కాలుష్యం, హార్మోన్ మార్పులు, పోషకాహార లోపం వంటి కారణాలు దీనికి దారి తీస్తున్నాయని నిపుణులు అంటున్నారు. ప్రధాన కారణాలు ఏమిటి పోషకాహార లోపం, ముఖ్యంగా ఐరన్, ప్రోటీన్ లోపం వల్ల జుట్టు బలహీనమవుతుందని వైద్యులు చెబుతున్నారు. తరచూ రసాయనాలు కలిగిన హెయిర్ ప్రోడక్ట్స్ వినియోగం, వేడి స్టైలింగ్ పరికరాల వాడకం కూడా హెయిర్ ఫాల్ పెరగడానికి కారణమని పేర్కొంటున్నారు. థైరాయిడ్ సమస్యలు, వంశపారంపర్య కారణాలు కూడా జుట్టు రాలడానికి దోహదం చేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పోషకాహారం తీసుకోవడం, ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహారం వినియోగించడం జుట్టు ఆరోగ్యానికి అవసరమని వైద్యులు చెబుతున్నారు. వారానికి రెండు నుంచి మూడు సార్లు తల స్నానం చేయడం, తల చర్మాన్ని శుభ్రంగా ఉంచడం మేలు చేస్తుందని సూచిస్తున్నారు. నూనె మసాజ్ చేయడం రక్తప్రసరణ మెరుగుపరచడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు అంటున్నారు. తీవ్రత ఎక్కువైతే వైద్యుల సలహా తప్పనిసరి జుట్టు రాలడం ఎక్కువకాలం కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా చర్మ వైద్యుడిని సంప్రదించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే రక్తపరీక్షలు చేసి కారణాన్ని గుర్తించాలని సూచిస్తున్నారు. ప్రారంభ దశలోనే జాగ్రత్తలు తీసుకుంటే హెయిర్ ఫాల్ నియంత్రణలో ఉంచవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సొరకాయ తేలికైన కూర, శరీరానికి చల్లదనం



**డెస్క్, ఫిబ్రవరి 14 :** తెలుగు వంటింట్లో సొరకాయ స్థానం సొరకాయ తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా వాడే కూరగాయగా గుర్తింపు పొందింది. పప్పుతో, పులుసుగా, వేపుడుగా, కోఫ్తా రూపంలో కూడా వండుకునే ఈ కూర తేలికైన రుచితో అందరికీ అనుకూలంగా ఉంటుందని గృహిణులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు సులభంగా జీర్ణించుకునే కూరగాయగా ఇది పేరుగాంచిందని నిపుణులు పేర్కొంటున్నారు. నీటి శాతం అధికం వేసవిలో మేలు సొరకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో డీహైడ్రేషన్ సమస్య తగ్గించడంలో ఇది సహాయపడుతుందని సూచిస్తున్నారు. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉన్నవారికి సొరకాయ మంచి ఎంపికగా నిలుస్తుందని పేర్కొంటున్నారు.జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి మేలు సొరకాయలో ఫైబర్ ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని, మలబద్ధకం సమస్య తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. పొటాషియం వంటి ఖనిజాలు ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. తక్కువ కొవ్వుతో ఉ ండటం వల్ల గుండె ఆరోగ్యానికి అనుకూలమని నిపుణుల అభిప్రాయం. వినియోగంలో జాగ్రత్తలు సొరకాయను తాజాగా తీసుకుని, చేదు రుచి లేకుండా ఉన్నదే వండుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చాలా చేదుగా ఉ ంటే వాడకూడదని హెచ్చరిస్తున్నారు. తక్కువ నూనెతో, సరైన విధంగా వండితే పోషకాలు నిల్వ ఉంటాయని చెబుతున్నారు. వారానికి రెండు మూడు సార్లు సొరకాయను ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి తేలికైన పోషకాహారం అందుతుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## బిర్యానీ ఆకు వాసనతో వంటకు వన్నె తెచ్చే సుగంధ ద్రవ్యం



**డెస్క్, ఫిబ్రవరి 15:** వంటింట్లో ప్రత్యేక స్థానం బిర్యానీ ఆకు (తేజపత్రం) తెలుగు వంటల్లో ముఖ్యంగా బిర్యానీ, పులావ్, కూరల్లో విస్తృతంగా ఉపయోగించే సుగంధ ద్రవ్యంగా గుర్తింపు పొందింది. చిన్న ఆకుల్లా కనిపించే ఈ దినుసు వంటలో వేయగానే ప్రత్యేకమైన సువాసనను ఇస్తుందని గృహిణులు చెబుతున్నారు. తక్కువ పరిమాణంలోనే వంటకు ప్రత్యేక రుచిని తీసుకువస్తుందని పేర్కొంటున్నారు. రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికీ మేలు బిర్యానీ ఆకులో యాంటీఆక్సిడెంట్లు, కొన్ని ఔషధ గుణాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియ మెరుగుపడటంలో ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. వంటలో కలిపినప్పుడు ఆహారం భారంగా అనిపించకుండా చేస్తుందని కొందరు సూచిస్తున్నారు. సంప్రదాయ వైద్యంలో కూడా తేజపత్రాన్ని కొన్ని సందర్భాల్లో వినియోగించేవారని నిపుణులు అంటున్నారు.వినియోగంలో జాగ్రత్తలు బిర్యానీ ఆకును నేరుగా నమలకుండా, వంటలో వేయించి తర్వాత తీసేయడం మంచిదని చెబుతున్నారు. అధిక మోతాదులో వాడటం అవసరం లేదని, తక్కువగా వాడినా సరిపోతుందని సూచిస్తున్నారు. వంట పూర్తయ్యాక ఆకును తీసి పారేయాలని, తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని గృహిణులు పేర్కొంటున్నారు. సుగంధ ద్రవ్యాల్లో ప్రత్యేక గుర్తింపు బిర్యానీ ఆకు వంటకు కేవలం రుచి మాత్రమే కాదు, పరిమళం కూడా ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. తెలుగు వంటింట్లో చిన్నదైనా కీలక పాత్ర పోషించే దినుసుగా ఇది నిలిచిందని పేర్కొంటున్నారు. సరైన మోతాదులో వినియోగిస్తే బిర్యానీ ఆకు వంటకు ప్రత్యేకమైన వన్నె తెచ్చే సహజ సుగంధ ద్రవ్యంగా కొనసాగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# టీ20లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం...



- సిడ్నీలో అరుంధతి విశ్వరూపం..

**సిడ్నీ ఫిబ్రవరి 15** ప్రపంచకప్ విజేతగా తొలి విదేశీ పర్యటనకు వెళ్లిన భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. సిడ్నీ మైదానంలో జరిగిన తొలి ఇరవై ఓవర్ల పోటీలో ఆస్ట్రేలియాపై 21 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వేగ బౌలర్ అరుంధతి రెడ్డి అద్భుత ప్రదర్శనతో నాలుగు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది.ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టుకు భారత బౌలర్లు ప్రారంభం నుంచే ఒత్తిడి తెచ్చారు. పవర్‌ప్లేలోనే వికెట్లు కోల్పోయిన ఆ జట్టు తర్వాత కోలుకోలేకపోయింది. అరుంధతి రెడ్డి వరుస విరామాల్లో కీలక బ్యాటర్లను ఔట్ చేస్తూ ప్రత్యర్థి జట్టును ఇబ్బందుల్లోకి నెట్టింది. మరోవైపు రేణుకా సింగ్, శ్రీ చరణి కూడా చక్కటి బౌలింగ్‌తో తోడ్పాటునందించడంతో ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత ఓవర్లలో 133 పరుగులకే పరిమితమైంది. 134 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్ షఫాలీ వర్మ వేగంగా ఆరంభం ఇచ్చింది. తక్కువ ఓవర్లలోనే అవసరమైన పరుగుల దిశగా జట్టును నడిపించింది. అయితే వర్షం కారణంగా ఆటకు అంతరాయం కలగడంతో నియమాల ప్రకారం భారత్‌ను విజేతగా ప్రకటించారు. ఈ విజయంతో మూడు పోటీల సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. ప్రపంచకప్ విజయం తర్వాత తొలి విదేశీ పర్యటనలోనే ఆస్ట్రేలియాపై గెలుపొందడం జట్టుకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.

# నేపాల్‌పై వెస్టిండీస్ భారీ విజయం



**ముంబై ఫిబ్రవరి 15** : ఇరవై ఓవర్ల ప్రపంచకప్ పోటీల్లో భాగంగా జరిగిన సమూహ సి పోరులో వెస్టిండీస్ జట్టు నేపాల్‌పై తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వాంఖడే మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కరీబియన్ జట్టు పూర్తి ఆధిపత్యం చాటుకుని తదుపరి దశకు అర్హత సాధించింది. ముందుగా బౌలింగ్ చేపట్టిన వెస్టిండీస్ జట్టు ప్రారంభం నుంచే కట్టుదిట్టంగా బంతులు వేసింది. జేసన్ హోల్డర్ అద్భుత ప్రదర్శనతో కీలక వికెట్లు పడగొట్టాడు. వికెట్లు వరుసగా పడుతున్న సమయంలో దీపేంద్ర సింగ్ ఐరీ ధైర్యంగా ఆడి అర్ధశతకం సాధించి జట్టును గౌరవప్రదమైన స్థాయికి తీసుకెళ్లాడు. నిర్ణీత ఇరవై ఓవర్లలో నేపాల్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసింది. 134 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ జట్టు ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. కెప్టెన్ షాయ్ హోప్ మరియు షిమ్రాన్ హెట్‌మేయర్ అజేయ భాగస్వామ్యంతో జట్టును విజయానికి చేర్చారు. కేవలం పదిహేను ఓవర్లు రెండు బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేధించి విజయం ఖాయం చేశారు. ఈ గెలుపుతో వెస్టిండీస్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసి తదుపరి దశలోకి ప్రవేశించగా, మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన నేపాల్ పోటీల నుంచి తప్పుకుంది.

# మ్యాచ్ ఆడి మరీ పరువు పోగొట్టుకున్న పాకిస్తాన్
## 61 పరుగుల తేడాతో టీమిండియా గ్రాండ్ విక్టరీ




టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్తాన్ పై భారత్ విజయ పరంపర కొనసాగించింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాక్ తో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో 61 పరుగుల తేడాతో ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ టాస్ గెలిచి బౌలింగ్ తీసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. ఇండియన్ బ్యాటర్లు అభిషేక్ శర్మ (4), హార్థిక్ పాండ్యా (0), అక్షర్ పటేల్ (0) దారుణంగా విఫలమయ్యారు. ఒకవైపు వికెట్లు పడుతున్న టీమిండియా బ్యాటర్ ఇషాన్ కిషన్ పరుగులు వరద పారించాడు. 77 పరుగులు చేసిన తర్వాత ఇషాన్ ఔట్ అయ్యి, పెవిలియన్ కి వెళ్లగా, క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్ చివర్లో మెరుపులు మెరిపించడంతో భారత్ 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్ కి ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. పవర్ ప్లే ముగిసే సమయానికి కీలకమైన 4 వికెట్లను హార్థిక్ పాండ్యా, బూమ్రా, అక్షర్ పటేల్ తీసుకున్నారు. దీంతో పీకల్లోతు కష్టాల్లో పడిన పాక్ ను.. ఉస్మాన్ ఖాన్ (44) అదుకునే ప్రయత్నం చేయగా.. అక్షర్ పటేల్ బౌలింగ్ లో స్టంప్ ఔట్ అయ్యాడు. ఫహీమ్ అష్రఫ్, అబ్రార్ అహ్మద్ లను వరుణ్ చక్రవర్తి ఔట్ చేశాడు. దీంతో టీమిండియా బౌలర్ల ముందు పాక్ బ్యాటర్లు నిలవలేకపోయారు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చకరవర్తి చెరో వికెట్ తీసుకోగా.. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ తలో వికెట్ తీసుకున్నారు.

# చిన్నస్వామికి కొత్త కళ.. భారత దిగ్గజాల పేర్లతో స్టాండ్లు



**బెంగళూరు ఫిబ్రవరి 14 :** బెంగళూరులోని చిన్నస్వామి మైదానం త్వరలో కొత్త రూపాన్ని సంతరించుకోనుంది. క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో కర్నాటక క్రికెట్ సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన దిగ్గజాల పేర్లను స్టేడియంలోని స్టాండ్లకు పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు మాజీ కెప్టెన్లు అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రవిడ్ అలాగే భారత మహిళల జట్టు తొలి కెప్టెన్ శాంత రంగస్వామి పేర్లతో స్టాండ్లు ఏర్పాటు చేయనున్నట్లు సంఘం వెల్లడించింది. భారత క్రికెట్ అభివృద్ధిలో వీరి పాత్రను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ కుంబ్లే భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన స్పిన్నర్‌గా గుర్తింపు పొందాడు. టెస్టు క్రికెట్‌లో ఆరు వందలకు పైగా వికెట్లు సాధించి దేశానికి ఎన్నో విజయాలు అందించాడు. రాహుల్ ద్రవిడ్ తన స్థిరమైన ఆటతీరుతో భారత జట్టుకు ఎన్నో కీలక విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లలో అగ్రగామిగా నిలిచాడు. శాంత రంగస్వామి భారత మహిళల జట్టుకు తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించడంతో పాటు మహిళల క్రికెట్‌కు బలమైన పునాది వేసింది. గతంలో జరిగిన తొక్కిసలాట ఘటన తర్వాత చిన్నస్వామి మైదానంలో మ్యాచ్‌ల నిర్వహణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. అభిమానుల భారీ రద్దీ కారణంగా జరిగిన ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో భద్రతా ఏర్పాట్లపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అనంతరం నియమించిన కమిషన్ నివేదిక ఆధారంగా పలు మార్పులు చేపట్టారు. ఇప్పటికే క్రికెట్ మ్యాచ్‌ల పునఃప్రారంభానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మళ్లీ బెంగళూరులో అంతర్జాతీయ మ్యాచ్‌లు, ప్రముఖ లీగ్ పోటీలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టాండ్లకు దిగ్గజాల పేర్లు పెట్టడం ద్వారా చిన్నస్వామి మైదానం కొత్త గుర్తింపుతో అభిమానులను ఆకట్టుకోనుంది.

# భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధంగా 'పెద్ది'..




**– బుచ్చిబాబు జన్మదినం రోజు అభిమానులకు నిరాశ..**

**హైదరాబాద్ ఫిబ్రవరి 15** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిపై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని గ్రామీణ నేపథ్యంతో కూడిన మాస్ యాక్షన్ కథగా తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, యాక్షన్, గ్రామీణ వాతావరణం కలగలిపిన కథతో సినిమా రూపొందుతుండటంతో మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విభిన్న పాత్రల సమాహారంగా రూపొందుతున్న ఈ సినిమాకు నటీనటుల ఎంపిక కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. తాజాగా ఫిబ్రవరి 15న దర్శకుడు బుచ్చిబాబు జన్మదినం సందర్భంగా చిత్రబృందం ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. వీడియోలో కనిపించిన దృశ్యాలు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ లుక్ మాస్‌గా, తీవ్రతతో కనిపించడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అయితే అదే రోజున రెండో పాట విడుదల అవుతుందని అభిమానులు భావించినప్పటికీ, ప్రత్యేక వీడియోతోనే సరిపెట్టడంతో కొంత నిరాశ వ్యక్తమైంది. చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్న ఏఆర్ రెహమాన్ పేరు కూడా సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పాటకు సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన లభించింది. రెండో పాట విడుదలపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని సమాచారం. గ్రామీణ నేపథ్యంలో మాస్ యాక్షన్ వినోదంగా రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ కెరీర్‌లో మరో కీలక చిత్రంగా 'పెద్ది' నిలుస్తుందా అనే ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

# 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్.. ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్య?



**హైదరాబాద్ ఫిబ్రవరి 15**

థ్రిల్లర్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యువ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ స్థాయిలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం స్వయంభూ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్ మంచి స్పందన అందుకుంది. ఆకట్టుకునే దృశ్యాలు, నేపథ్య సంగీతం, యాక్షన్ అంశాలతో టీజర్ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందింది. అయితే టీజర్‌కు వచ్చిన ప్రశంసలతో పాటు నిఖిల్ చేసిన ఒక వ్యాఖ్య సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. సాంకేతిక సమస్యల కారణంగా టీజర్‌ను ఉన్నత స్పష్టతతో మళ్లీ విడుదల చేసిన సందర్భంగా, "ఇటీవల వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో కృత్రిమ మేధస్సు వినియోగం లేదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల కొన్ని చిత్రాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో నిఖిల్ వ్యాఖ్యకు మరింత ప్రాధాన్యం లభించింది. ఆయన ఏ చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారన్న దానిపై స్పష్టత లేకపోయినా, ఈ వ్యాఖ్య పరిశ్రమలో సాంకేతిక వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది. కొంతమంది నిఖిల్ పారదర్శకతను అభినందిస్తుండగా, మరికొందరు పోలిక అవసరం లేదని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా టీజర్ కంటే ఎక్కువగా ఈ వ్యాఖ్యే చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న 'స్వయంభూ' చిత్రానికి ఈ వివాదం అదనపు ప్రచారం తెచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విడుదల తేదీపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని చిత్రబృందం సూచిస్తోంది.

# ఎంగేజ్‌మెంట్ విషయం దాచిన హీరో..



**– డేటింగ్ పేరుతో మోసం చేశాడన్న మమతా మోహన్‌దాస్..**

**హైదరాబాద్ ఫిబ్రవరి 15**

మమతా మోహన్‌దాస్ దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి. టాలీవుడ్ ప్రేక్షకులకు 'యమదొంగ' సినిమాతో మరింత చేరువైన ఆమె, నటిగా మాత్రమే కాకుండా గాయనిగానూ మంచి పేరు తెచ్చుకున్నారు. మలయాళ చిత్రసీమలో కెరీర్ ప్రారంభించిన మమతా, తరువాత తెలుగు, తమిళ భాషల్లోనూ వరుస అవకాశాలు అందిపుచ్చుకుని ప్రేక్షకాదరణ పొందారు. సహజమైన నటన, అందమైన తెరపై కనిపించే తీరు, మృదువైన గాత్రం ఆమెకు ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని ఏర్పరిచాయి. అయితే కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే ఆమె వ్యక్తిగత జీవితంలో తీవ్ర సవాళ్లు ఎదురయ్యాయి. 2009లో క్యాన్సర్ నిర్ధారణ కావడం సినీ వర్గాలను కలిచివేసింది. దీర్ఘకాల చికిత్స అనంతరం కోలుకుని మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన ఆమెకు 2013లో మరోసారి అదే వ్యాధి తిరగబెట్టింది. అంతేకాకుండా విటిలిగో సమస్యను కూడా ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఈ కష్టకాలాన్ని అధిగమిస్తూ క్యాన్సర్ సర్వైవర్‌గా నిలిచి అనేక మందికి స్ఫూర్తిగా మారారు. కొంత విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి వచ్చి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇటీవల ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమతా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను బహిరంగంగా పంచుకున్నారు. ప్రేమ, డేటింగ్ విషయాల్లో ఎదురైన చేదు అనుభవాలను వెల్లడిస్తూ, క్యాన్సర్ తర్వాత జీవితాన్ని సానుకూలంగా చూడాలని భావించానని చెప్పారు. మలయాళ పరిశ్రమకు చెందిన ఓ నటుడు తనను డేటింగ్‌కు ఆహ్వానించాడని, కుటుంబ సభ్యుల అనుమతితో ఆ పరిచయాన్ని కొనసాగించానని తెలిపారు. అయితే ఆ వ్యక్తికి అప్పటికే మరొకరితో నిశ్చితార్థం జరిగిన విషయం తర్వాత తెలిసిందని పేర్కొన్నారు. ఈ విషయం తనను మానసికంగా తీవ్రంగా కలిచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత మరో వ్యక్తితో పరిచయం ఏర్పడినా, అతను ప్రేమకంటే తన కెరీర్‌కే ప్రాధాన్యం ఇచ్చాడని చెప్పడంతో ఆ బంధం కూడా ముగిసిపోయిందని తెలిపారు. ఈ అనుభవాలన్నీ తనకు జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్పాయని, ఇప్పుడు తాను మరింత బలంగా మారానని మమతా పేర్కొన్నారు. వ్యాధులతో పోరాడి గెలవడమే కాకుండా, వ్యక్తిగత జీవితంలో ఎదురైన నిరాశలను కూడా ధైర్యంగా ఎదుర్కొన్న ఆమె ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# కుటుంబ విలువలతో 'రాయుడి గారి తాలుకా'..




**–ట్రైలర్ విడుదల, మార్చి 6న థియేటర్లలోకి..**

**హైదరాబాద్ ఫిబ్రవరి 15** : కుటుంబ భావోద్వేగాలు, గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న కుటుంబ కథా చిత్రం రాయుడి గారి తాలుకా ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. శ్రీనివాస్ ఉలిశెట్టి, సత్య ఈషా జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఉలిశెట్టి మూవీస్ బ్యానర్‌పై కొర్రపాటి నవీన్ శ్రీ దర్శకత్వం వహిస్తున్నారు. నిత్యశ్రీ, పునర్వికా వేద శ్రీ, నవీన్ శ్రీ, పీజే దేవి, కరణం పేరినాయుడు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా కుటుంబ బంధాలు, విలువలను ప్రధానంగా చూపించేలా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో సుమన్, ఆర్.కే. నాయుడు, సలార్ పూజ, కరణం శ్రీహరి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా పనులు కొనసాగిస్తోంది. మ్యూజిక్, ఎడిటింగ్, డబ్బింగ్ వంటి పనులు చివరి దశకు చేరుకున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను 'బంగార్రాజు' ఫేమ్ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ విడుదల చేశారు. ట్రైలర్‌లో కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు, గ్రామీణ జీవనశైలి ప్రధానంగా కనిపించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఇటీవలి కాలంలో ఇలాంటి స్వచ్ఛమైన కుటుంబ కథలు అరుదుగా వస్తున్నాయని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. హీరో, నిర్మాత ఉలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది పూర్తి కుటుంబ కథా చిత్రం అని, ప్రతి వర్గ ప్రేక్షకుడిని ఆకట్టుకునేలా రూపొందించామని చెప్పారు. కుటుంబ విలువలను తెలియజేసే సందేశాత్మక చిత్రంగా రూపొందిన ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానుంది. గ్రామీణ నేపథ్యంతో భావోద్వేగాలు, వినోదం కలగలిపిన ఈ చిత్రం ఇప్పటికే ట్రైలర్ ద్వారా సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com